క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



జనగామ: పట్టణంలోని 4వ వార్డుకు చెందిన కేమిడి అమరావతికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జూకంటి మధు, 29వ వార్డు కౌన్సిలర్ ముస్త్యాల దయాకర్, పట్టణ యువజన అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్ తదితరులు ఉన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా ప్రమోద్‌రెడ్డి

స్టేషన్‌ఘన్‌పూర్: పీఆర్‌టీయూ మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని తాటికొండ జెడ్పీఎస్ఎస్ పీడీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పీఆర్‌టీయూ మండల నూతన కమిటీని డివిజన్‌కేంద్రంలో గురువారం ఎన్నుకున్నారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎల్లారెడ్డి, ఎన్నికల అధికారులు రాంబాబు, రాజసురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికల్లో మండల అధ్యక్షుడిగా ప్రమోద్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వంగ రఘు, అసోసియేట్ అధ్యక్షుడిగా వి.రాధాకృష్ణ, ఉపాధ్యక్షుడుగా సదామోహన్, మహిళా ఉపాధ్యక్షులుగా మంజుల, కార్యదర్శిగా మధుబాబు, మహిళా కార్యదర్శిగా వి.లలిత ఎన్నికయ్యారు.

మైక్ సెట్ అందజేత



జనగామ రూరల్: మండలంలోని బాలురు ఆశ్రమ గిరిజన పాఠశాలకు మూడ లక్ష్మణ్ కుమారుడు అవినాష్ జ్ఞాపకార్థం గురువారం రూ.30 వేల విలువైన మైక్ సెట్‌ను బహూకరించారు. హెచ్‌ఎం లచ్చిరాం, వాసు, రతన్, జయరాం, రాములు, వీరన్న శేషాద్రి ఉన్నారు.

భోజన వితరణ



బచ్చన్నపేట: బండనాగారం పాఠశాల విద్యార్థులకు గురువారం చల్లా సత్యలక్ష్మి సురేందర్‌రెడ్డి దంపతులు భోజనం, పండ్లు, స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సిద్దయ్య, ఉపాధ్యాయులు రాజేందర్ సుజాత, లూథియా, రికార్డ్ అసిస్టెంట్ నర్సింహులు, అంగన్‌వాడీ టీచర్ రజిత పాల్గొన్నారు.

అంత్యక్రియలకు విరాళం

చిల్పూరు: మండలంలోని ఫత్తేపూర్ గ్రామానికి చెందిన గుగులోత్ జుమాని అనారోగ్యంతో బుధవారం మృతి చెందింది. పేద కుటుంబం కావడంతో అంత్యక్రియలకు కుటుంబ సభ్యులు ఇబ్బంది పడుతుండటంతో యువసేన యూత్ సభ్యులు బాపునాయక్ ఫత్తేపూర్ వాట్సాప్ గ్రూపు ద్వారా విరాళాలు సేకరించారు. గురువారం వరకు సేకరించిన రూ.20వేలను బాధిత కుటుంబానికి దహన సంస్కారాల కోసం అందజేశారు. బాపునాయక్, బాలు నాయక్, చింతల భాస్కర్, గుగులోత్ ప్రేమ్, భూక్యా తిరుపతి ఉన్నారు.

సన్మానం

పాలకుర్తి టౌన్: తన అద్భుతమై బోధనతో తెలుగు రాష్ట్రాల్లోని వేలాదిమంది విద్యార్థులను ప్రతిష్టాత్మక ఐఐటీలకు పంపించిన ఘనత మహోపాధ్యాయులు చుక్క రామయ్యకే దక్కుతుందని విశ్రాంత నవోదయ అధ్యాపకుడు, సాహితీవేత్త డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రముఖ విద్యావేత్త, మాజీ ఎమ్మెల్సీ చుక్కా రామయ్యను ఆయన స్వగృహంలో కలిసి సన్మానించారు.

ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్టీ హాస్టల్ వార్డెన్

కొడకండ్ల: కొడకండ్ల గిరిజన బాలుర వసతి గృహ వార్డెన్ జి.మల్లునాయక్ ఉత్తమ అవార్డును అందుకున్నాడు. గత సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో నూరుశాతం ఫలితాలు సాధించినందుకు గాను ఐటీడీఏ తరుపున ఉత్తమ అవార్డు, ప్రశంసపత్రం అందించారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఏటూరునాగారంలో జరిగిన కార్యక్రమంలో ఐటీడీఏ పీఓ చిత్రమిశ్ర చేతుల మీదుగా మల్లునాయక్ అవార్డును అందుకున్నాడు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

తరిగొప్పుల: మండలకేంద్రంలోని రైతు వేదిక భవనం ఆవరణలో గురువారం అధికారులు 3వ విడత మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 15 గ్రామపంచాయతీల పరిధిలో 2023–24 సంవత్సరం వరకు చేపట్టిన ఉపాధిహామీ పనులపై సమీక్ష చేపట్టారు. ఏపీడీ చంద్రశేఖర్, ఎంపీడీఓ దేవేందర్‌రెడ్డి, ఏపీఓ నాగేశ్వర్‌రావు, అంబుడ్స్‌మెన్ రాజు, ఏపీఓ లింగయ్య, ఎస్‌ఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపల్లి: ఖిలాషాపూర్‌లో సన్మానం పొందిన ఉపాధ్యాయులు



జనగామ రూరల్: చౌడారంలో..



కొడకండ్ల: కస్తూర్బా విద్యాలయంలో..



జఫర్‌గఢ్: కూనూరులో..



ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు అంబటి అంజయ్య విద్యార్థులకు ప్రత్యేక భోజన వసతి కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



చిల్పూరు: మల్కాపూర్‌లో..



జనగామ: ఏబీవీ ఎయిడెడ్ హైస్కూల్ గురుపూజోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు



తరిగొప్పుల: మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో..



లింగాలఘణపురం: గుమ్మడవెల్లి యూపీఎస్‌లో..



బచ్చన్నపేట: బిషప్ తుమ్మబాల పాఠశాలలో..



దేవరుప్పుల: భోజనం పెట్టిస్తున్న అంజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్: ఫాదర్ కొలంబో స్కూల్‌లో..

మండలానికి మంచిపేరు తేవాలి

లింగాలఘణపురం: జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికై సన్మానం పొందిన ఉపాధ్యాయులంతా పట్టుదలతో విద్యాబోధన చేసి మండలానికి మరింత మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని నోడల్ ఆఫీసర్ విష్ణుమూర్తి కోరారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో జరిగిన సన్మాన కార్యక్రమంలో మండలం నుంచి ఎంపికైన కోటయ్య (నేలపోగుల), వై. వెంకటేశ్వర్‌రెడ్డి, (కుందారం ఎస్సీ కాలనీ), సీహెచ్ సమ్మక్క (నెల్లుట్ల), వై.శ్రీనివాసు (లింగాలఘణపురం జెడ్పీహెచ్‌ఎస్), మారుపల్లి అలెగ్జాండర్ (పటేల్‌గూడెం), కె.కృష్ణవేణి (కుందారం జడ్పీహెచ్‌ఎస్), కె.జ్యోతి (కస్తూర్బా లింగాలఘణపురం),టి.లక్ష్మణ్ (చిక్కులోనిగూడెం) జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను కలెక్టర్ రిజ్వాన్‌భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ వారిని అభినందించారు.

విజయవంతం చేయండి

జఫర్‌గఢ్: పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజురియింబర్స్‌మెంట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఈ నెల 10న తలపెట్టిన హలో విద్యార్థి చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సంఘం మండల కార్యదర్శి సిరికొండ అర్జున్ కోరారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చలో హైదరాబాద్ కార్యక్రమంలో విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా సహాయ కార్యదర్శి యాకన్న రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లను బీసీ-ఏలో చేర్చాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న జగదీశ్వర్ ప్రసాద్

జఫర్‌గఢ్: ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏలో చేర్చాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావుల జగదీశ్వర్ ప్రసాద్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో సంఘం నాయకులు కులస్తులతో కలిసి గురువారం ఈనెల 8వ తేదీన నిర్వహించే ముదిరాజ్‌ల సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక శాతం జనాభ కలిగిన ముదిరాజ్‌లు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో అన్నెబోయిన భిక్షపతి, ఠాకూర్ రతన్ సింగ్, సిహెచ్ సోమనర్సయ్య, అన్నెబోయిన ఉప్పస్వామి, మొట్టక ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వయంపాలన దినోత్సవం



జనగామ: పట్టణంలోని బీరప్పగడ్డ శ్రీసరస్వతీ శిశు మందిర్‌లో గురువారం స్వయంపాలన దినోత్సవాన్ని విద్యార్థులు నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం బాల నర్సయ్య ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులుగా అగ్రతావ్రింద, టీచర్లుగా చంద్రలేఖ, యుతిక, రుత్విక, అక్షర, మనస్విత, అనూష, లాస్య, సంజన, శ్రీఆధ్య, అనున్య, సాన్విత, హర్షిత్, ఆనంద్, ఆదర్శ్‌త్రిదేవ్, సుహాన, హర్ష, శశ్వంత్, క్రిష్, సానియా, శివప్రసాద్‌లు చక్కటి ప్రతిభను కనబరిచారు. ఉపాధ్యాయులుగా ఉత్తమ బోధన చేసిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో టీచర్లు కృష్ణవేణి, కొత్తపల్లి స్వప్న, అర్చన, శిరీష, శ్వేత, మమత, తల్లిదండ్రులు కళ్యాణి, స్వాతి, సంతోషి, వాణి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

దేవరుప్పుల: సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు అని ఫాదర్ దిలీప్ కుమార్ కొనియాడారు. మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో బ్రదర్ జేసురాజు అధ్యక్షతన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు పునాదులు వేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మదన్‌మోహన్, ఖాజా, మహేష్, కృష్ణ, అనిత, మాధవి, విజయలక్ష్మి, సరిత, అశ్విని, షబానా తదితరులు పాల్గొన్నారు.



సన్మానం పొందిన ఉపాధ్యాయులు

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

రఘునాథపల్లి: సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవడంతో బాలింతలు, గర్భిణులు, శిశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ సరస్వతి అన్నారు. మండలంలోని లక్ష్మీతండా శివారు రామచంద్రగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం నిర్వహించిన పోషణ మాసం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అంగన్‌వాడీలో అందిస్తున్న పౌష్టికాహారాన్ని తప్పనిసరిగా భుజించాలని, ఇళ్లల్లో సైతం బలవర్ధకమైన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం లోప పోషణతో ఉన్న చిన్నారుల గృహాలను సందర్శించి తల్లులకు పలు సలహాలు, సూచనలు అందించారు. పంచాయతీ కార్యదర్శి సంధ్యారాణి, ఏఎన్‌ఎం స్టెల్లా, అంగన్‌వాడీ టీచర్ మంజుల, ఆశ వర్కర్ భాగ్య తల్లులు, గర్భిణులు పాల్గొన్నారు.



రఘునాథపల్లి: పోషణమాసంలో సరస్వతి తదితరులు

అంగన్‌వాడీ సేవలను వినియోగించుకోవాలి

జఫర్‌గఢ్: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ టి.అనిత అన్నారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మండలంలోని జఫర్‌గఢ్, కోనాయిచలం తదితర గ్రామాల్లో పోషణమాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జఫర్‌గఢ్‌లో ఇంటింటికి వెళ్లి కరపత్రాల ద్వారా పోషణమాసంపై తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ టీచర్లు జగదీశ్వరి, సోమలక్ష్మి, ఉపేంద్ర, గీతారాణి పాల్గొన్నారు.

చిల్పూరులో..

చిల్పూరు: పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లు పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించేందుకు గృహ సందర్శనలు చేపట్టారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు అంగన్‌వాడీ సేవలపై అవగాహన కల్పించారు. మంద రేణుక, గుర్రం నీనా, సట్ల విజయ, రేణుక, కర్ణకంటి వాణిస్వర్ణవీణ పాల్గొన్నారు.

బస్టాండ్ వద్ద దుకాణాల తొలగింపు

స్టేషన్‌ఘన్‌పూర్: స్థానిక బస్టాండ్ వద్ద ఎస్‌హెచ్ డ్రెయినేజీపై ఉన్న పండ్ల దుకాణాలు, జ్యూస్‌సెంటర్లు, పూలు, గాజులు విక్రయించే తదితర షాపులను ఆర్టీసీ అధికారులు తమ నిబంధనల మేరకు గురువారం తొలగించారు. దాంతో 30 ఏళ్లుగా తోపుడు బండ్లపై చిరువ్యాపారాలు చేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నామని, ఇప్పుడు తొలగిస్తే తమ కుటుంబాలు రోడ్డున పడతాయని, ప్రత్యామ్నాయంగా షాపులు ఏర్పాటు చేసుకునేందుకు స్థలం కేటాయించాలని బాధిత చిరువ్యాపారులు కోరుతున్నారు. ఈ సందర్భంగా స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్టీసీ కంట్రోలర్ బాబురావు మాట్లాడుతూ బస్టాండ్ వద్ద షాపింగ్ మాల్ కోసం టెండర్లు పిలిచి కాంప్లెక్స్ నిర్మాణాలు చేస్తున్నారన్నారు. మూడు నెలల క్రితం డిపో మేనేజర్ ఆదేశాలతో చిరువ్యాపారులకు నోటీసులు ఇచ్చామని తెలిపారు. అయినప్పటికీ తొలగించక పోవడంతో గురువారం వారిని ఖాళీ చేయించామన్నారు.

30 ఏళ్లుగా ఇక్కడే వ్యాపారం చేస్తున్నాం

ఈ సందర్భంగా బాధిత చిరువ్యాపారులు మైలకలమ్మ, పూల రాజమ్మ, మునిగెల పారిజాతం, కుంభం కుమారస్వామి, పూసల మణెమ్మ, కుంభం సునీత, పన్నీరు లత తదితరులు మాట్లాడారు. స్థానిక బస్టాండ్ వద్ద 30 ఏళ్లుగా చిరు వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నామన్నారు. అధికారుల వైఖరితో తమ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని, ఇక్కడ తమ దుకాణాలను తొలగిస్తే ఆత్మహత్యలే శరణ్యం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.



దుకాణాలను తొలగింపజేస్తున్న అధికారులు

చేతల ప్రభుత్వం కాంగ్రెస్

నర్మెట: కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని, ఎన్నికల హామీలను అమలుచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నాడని డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన మడిపెద్ది శ్రీనివాస్ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి ద్వారా విషయం తెలుసుకున్న కొమ్మూరి విషయాన్ని మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లారు. కాగా, చికిత్స నిమిత్తం మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని గురువారం పార్టీ కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి

కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల హామీలను ఒక్కొటిగా అమలు చేస్తూ దేశంలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నాడని కాంగ్రెస్ రాష్ట్రనాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. మండలంలోని వెల్దండకు చెందిన లబ్ధిదారులు బాలగోని రాజు, నర్సింగారావు, అమ్మాపురానికి చెందిన చెక్కిళ్ళ వెంకటేశ్వర్లుకు రూ. 1.50 లక్షల విలువ చేసే సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి , నాగపురికిరణ్ కుమార్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు పరశురాములు, పార్టీ బాధ్యులు, నాయకులు పాల్గొన్నారు.



ఎల్‌ఓసీని అందజేస్తున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

ప్రతీ బూత్‌లో 200 మంది సభ్యత్వం

లింగాలఘణపురం: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ ప్రతి బూత్‌కు 200 మంది సభ్యత్వం ఉండాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఊడ్గుల రమేశ్ కోరారు. గురువారం బీజేపీ మండల అధ్యక్షుడు ఆంజనేయులు అధ్యతక్షన జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బీజేవైఎం ప్రోటోకాల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ దూసరి విజయ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి సంపత్, ఉపాధ్యక్షుడు నాగరాజు పాల్గొన్నారు.

పల్లెపల్లెన బీజేపీని బలోపేతం చేద్దాం

దేవరుప్పుల: పల్లెపల్లెన మోదీ నాయకత్వాన్ని బలపరిచే ప్రజలను మమేకం చేసి పార్టీని బలోపేతం చేద్దామని బీజేపీ సీనియర్ నాయకుడు మోడపల్లి సోమన్న పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో బీజేపీ మండల కార్యవర్గసమావేశానికి మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు.

ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కొడకండ్ల: మండలంలో గణపతి నవరాత్రోత్సవాలను నిర్వాహకులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఏఎస్సై కత్తి రమేష్‌గౌడ్ కోరారు. గణపతి ఉత్సవాల నిర్వాహకులు ఆన్‌లైన్‌లో నిర్దేశించిన పోర్టల్‌లో దరఖాస్తు చేసుకుని అనుమతిని పొందవచ్చన్నారు. అనుమతి పత్రాన్ని డౌన్‌లోడ్ చేసిపెట్టుకుని పోలీసులకు చూపిస్తే సరిపోతుందన్నారు.

అనుమతి తీసుకోవాలి

బచ్చన్నపేట: వినాయక మండపాలకు నిర్వాహకులు అనుమతులు తప్పక తీసుకోవాలని ఎస్సై కంకల సతీష్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడారు. ప్రశాంతంగా ఉత్సవాలు నిర్వహించుకోవాలన్నారు.

భోజనంలో నాణ్యత పాటించాలి

బచ్చన్నపేట: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం నాణ్యతతో కూడినది వడ్డించాలని పంచాయతీ కార్యదర్శులు బ్యాంగి రూపాచైతన్య, భరత్‌కిషోర్ అన్నారు. మండలంలోని కొడవటూర్, బండనాగారం ప్రభుత్వ పాఠశాలలను వారు గురువారం సందర్శించి విద్యార్థులతో కలిసి భోజం చేశారు. హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పుట్టినరోజు వేడుకలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ మునిగాల రాణి ఆధ్వర్యంలో సెంటర్‌లో చదివే చిన్నారులు గోనెల రోహిణ్‌బాబు, గోనెల అర్జున్, బాషబోయిన తారక్‌రామ్‌ల జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కాగా, అంగన్‌వాడీ చిన్నారుల పేరెంట్స్ గోనెల చందు రెండు కుర్చీలు, రిత్విక్ రెండు కుర్చీలు, వేణు ప్లాస్టిక్ స్టూల్, నరేష్ కుక్కర్‌ను సెంటర్‌కు అందించారు.

బాసటగా నిలిచిన బాల్యమిత్రులు

దేవరుప్పుల: మండల మండలకేంద్రంలోని కొత్తవాడలో ఇటీవల మృతి చెందిన జోగు శ్రీకాంత్ కుటుంబానికి 2010–2011 పదో తరగతి బాల్యమిత్రులు రూ.22 వేల ఆర్థిక సాయం అందించి బాసటగా నిలిచారు. తమ మిత్రుడి కుటుంబ సభ్యుల అభ్యున్నతి కోసం పాటుపడుతామని ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. షేక్ పోలర్, నాగరాజు, సందీప్, మధు, ప్రశాంత్, నరేష్, సంతోష్, మహేష్, అనిల్ పాల్గొన్నారు.

నిందితుడిని కఠినంగా శిక్షించాలి

జనగామ రూరల్: ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలానికి చెందిన గిరిజన మహిళపై అత్యాచారం, దాడికి పాల్పడిన నిందితుడు షేక్ ముక్తుమ్‌ను కఠినంగా శిక్షించాలని గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు రాంకోటి కోరారు. ఈ మేరకు గురువారం జనగామ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన తెలిపారు.

బియ్యం అందజేత

పాలకుర్తి టౌన్: పాలకుర్తికి చెందిన ఎండీ నసీమ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందింది. కాగా, బాధిత కుటుంబానికి గురువారం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు 25 కిలోల బియ్యం, కూరగాయలు, నిత్యావసర సరకులను అందజేశారు. చిదిరాల శ్రీనివాస్, ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి జీడి హరీశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

ధ్రువీకరణ పత్రాల స్వీకరణ



పాలకుర్తి: మండలంలోని ఈరవెన్ను గ్రామంలో రుణమాఫీ కాని రైతుల నుంచి కుటుంబ సభ్యుల నిర్ధారణ ధ్రువీకరణ పత్రాలను స్వీకరించినట్లు మండల వ్యవసాయాధికారి శరత్ చంద్ర గురువారం తెలిపారు. రైతులతో పాటు కుటుంబ సభ్యులతో సెల్ఫీ ఫొటో దిగి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశామని చెప్పారు. ఆయన వెంట ఏఈఓ దీపక్ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పోలింగ్‌పై అవగాహన

పాలకుర్తి టౌన్: మండల కేంద్రంలోని ప్రగతి విద్యాలయంలో గురువారం విద్యార్థులకు పోలింగ్, ఎన్నికల ఓటింగ్ విధానంపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ వీరమనేని వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో విద్యార్థులు నమూనా ఎన్నికల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నామినేషన్ దాఖలు చేయడం, బ్యాలెట్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు, ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చారి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వరద ముంపు బాధితులకు తోడ్పాటు

దేవరుప్పుల: మండల కేంద్రంలోని శ్రీ చండీపరమేశ్వరి పీఠం వ్యవస్థాపకుడు అవసరాల ప్రసాద్ శర్మ సిద్ధాంతి, సత్యవాణి దంపతుల ఆధ్వర్యంలో విజయవాడలోని పలు వీధుల్లో వరద ముంపునకు గురైన బాధితులకు ఆహారం, నీటి బాటిళ్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. తోడ్పాటు అందించిన ప్రసాద్‌శర్మకు ఆ ప్రాంత టీడీపీ నాయకులు శివప్రసాద్, దుర్గాప్రసాద్‌లు కృతజ్ఞతలు తెలిపినట్లు పేర్కొన్నారు.

ముంపు బాధితులకు విరాళాల సేకరణ

రఘునాథపల్లి: వరద ముంపు బాధితుల సహాయార్థం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవిగౌడ్ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా కోళ్ల రవిగౌడ్ మాట్లాడుతూ వరద బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉందన్నారు. రెండు రోజుల పాటు విరాళాలు సేకరించి ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపేందు కోసం కలెక్టర్‌కు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.

టీషర్టుల బహూకరణ

పాలకుర్తి: మండలంలోని పెద్దతండా (కె) పాఠశాల విద్యార్థులకు టీషర్టులను మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ వ్యవస్థాపకుడు గంట రవీందర్ గురువారం బహూకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు

దేవరుప్పుల: ప్రభుత్వ నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే చట్టపరంగా కఠిన చర్యలు అనివార్యమని ఎస్సై ఊర సృజన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో పాన్ షాప్ నిర్వాహకుడు బాబు నవీన్ ఇంట్లో పోలీసులు సోదాచేసి రూ.19 వేల విలువ గల మత్తు పదార్థాలైన గుట్కా నిల్వలను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆయన వెంట కానిస్టేబుల్ యాకేష్ తదితరులు ఉన్నారు.

పాలనను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

స్టేషన్‌ఘన్‌పూర్: భారీ వర్షాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసిందని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ ఆరోపించారు. తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన భాస్కుల అశోక్ ఇల్లు కూలిపోవడంతో వీధిన పడ్డాడని, ఇంతవరకు అతన్ని అధికారులు ఆదుకోక పోవడం ఎంత వరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా వర్షాలతో నష్ట పోయిన వారిని గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

రేషన్‌బియ్యం స్వాధీనం

పాలకుర్తి: మండలంలోని చెన్నూర్ శివారు జాటోత్ తండాలో అక్రమంగా నిల్వ చేసిన మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ చేస్తున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి జాటోత్ తండాలో నిల్వ చేసిన ధాన్యంను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రేషన్ బియ్యం అమ్మినా కొనుగోలు చేసినా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

బీసీ కులగణనతోనే 'స్థానిక' ఎన్నికలు నిర్వహించాలి

దేవరుప్పుల: బీసీ కులగణననతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి కాడబోయిన మల్లేష్ యాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని నీర్మాలకు చెందిన కాడబోయిన మల్లేష్ యాదవ్ టీజీబీసీఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకమయినట్లు ఆ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మల్లేష్‌యాదవ్ మాట్లాడారు. జనాభా దామాషా ప్రకారం రాజ్యాధికారం దక్కినప్పుడే ఆ సామాజిక వర్గాల అభ్యున్నతి సాధ్యమన్నారు. రాహుల్‌గాంధీ ఇచ్చిన హామీని ఆచరణలో సీఎం రేవంత్‌రెడ్డి అమలు చేసి అత్యధిక జనాభా కలిగిన బీసీలకు సముచిత న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

గొర్రెలు, మేకల పెంపకందారులను ఆదుకోవాలి

దేవరుప్పుల: భారీ వర్షాల ప్రభావంతో మూగజీవాలను కోల్పోయిన బాధిత గొర్రెలు, మేకల పెంపకందారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ విభాగం అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్ డిమాండ్ చేశారు. మండలంలోని కడవెండిలో ఇటీవల వాగు వరదకు మూగజీవాలను కోల్పోయిన బాధితుడు ఉప్పుల చంద్రయ్య, మహమ్మద్ అంకూస్‌లను గురువారం పరామర్శించి మాట్లాడారు. పెంపకందారులకు సముచిత న్యాయం చేకూర్చాలని ఫోన్‌లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్‌ను కోరారు. పీఏసీఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, బీఆర్‌ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత.రవి ,గ్రామపార్టీ అధ్యక్షుడు తాటిపెళ్లి. మహేష్, సులుగురి మహేష్, బాషిపాక రాములు తదితరులు ఉన్నారు.